www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 29
నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 92 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రికార్డుల ఊపిరి..
## నిఫ్టీ కొత్త శిఖరం సాధించింది

భారత స్టాక్ మార్కెట్ మళ్లీ ఒక్కసారిగా ఆకాశాన్నంటు తోంది. నేడు నిఫ్టీ 50 ఇండెక్స్ ఆల్-టైమ్ గరిష్ఠాన్ని తాకుతూ 26,295.55 వద్ద కొత్త రికార్డు నమోదు చేసింది. ఇది గతంలో 2024 సెప్టెంబర్ 27న సాధించిన 26,277 స్థాయిని సునాయాసంగా దాటేసింది. పెట్టుబడిదారుల్లో ఆశావాదం నిండిపోయింది. ఉదయం 9:40 నిమిషాల సమయానికి సెన్సెక్స్ 189 పాయింట్లు లాభంతో 85,799 వద్ద దృఢంగా నిలిచింది. అదే సమయంలో నిఫ్టీ 52 పాయింట్లు ఎగసి 26,251 స్థాయిలో ట్రేడవుతోంది. రెండు ప్రధాన సూచీలూ గ్రీన్ జోన్‌లోనే కదులుతూ మార్కెట్ సెంటిమెంట్‌ను బూస్ట్ చేస్తున్నాయి. విస్తృత మార్కెట్ కూడా బుల్లిష్ మూడ్‌లోనే ఉంది.



# ప్రజా క్షేత్రంలోకి సీఎం

## పంచాయతీ ఎన్నికలే టార్గెట్

- జిల్లాల పర్యటనకు సిద్ధమైన సీఎం రేవంత్
- డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన
- మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన

హైదరాబాద్

జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో ఆయన పర్యటన సాగుతుంది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడిం చారు. మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

## సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు



- కలెక్టర్లకు ఈసీ ఆదేశం
- బ్యాలెట్ చివరి గుర్తి నోటా ఉండాలని ఈసీ ఆదేశం
- సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసిన ఈసీ
- మొదలైన పంచాయతీ ఎన్నికల ప్రక్రియ

## దీక్ష పేరుతో నాటకం..
# కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

- దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారు
- తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు
- కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారు
- విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు
- కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్



తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్షపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో - మిగతా3లో

# ఈ దశలో స్టే విధించలేం

## పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు

- ఎన్నికలపై స్టే కోరుతూ పిటిషన్ దాఖలు
- పంచాయతీ ఎన్నికలపై స్టే విధించలేం..
- ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని స్పష్టం నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాలు చేస్తున్నారు
- కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశం
- తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా



హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలైన పిటిషన్‌పై ఈ తీర్పు ఇచ్చింది. వెనుకబడిన కుల సంఘాలు గురువారం తెలంగాణ హై కోర్టులో ఎన్నికలపై స్టే కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన కులాలకు (ఎంబీసీ) రిజర్వేషన్లు కేటాయించాలని, అప్పటివరకూ ఎన్నికల నిర్వహణ నిలిపివేయాలని పిటిషనర్లు హైకోర్టును కోరారు. బీసీ - మిగతా3లో



## బుకింగ్ పాస్‌లు ఉన్నవారికే శబరిమలకు అనుమతి!

- పాస్‌లోని తేదీ, సమయాన్ని అనుసరించాలి
- అధిక రద్దీ కారణంగా ఏదైనా అనుచిత ఘటన జరిగితే సహించబోయేది లేదు
- ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుని, పోలీసులను గట్టిగా హెచ్చరించింది ధర్మాసనం



## 4, 5 తేదీల్లో భారత్‌కు పుతిన్

- పుతిన్ భారత పర్యటన ఖరారు
- 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న పుతిన్
- ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు
- ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ప్రకటన

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా
# రైల్వే స్టేషన్ అభివృద్ధి

- హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడి



హైదరాబాద్

హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల - మిగతా3లో

## జనవరి 1న లొంగిపోతాము

భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) లేఖ





## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

- థాయ్‌లాండ్‌లో వరద విలయం
- సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లో అత్యధికంగా 110 మంది మృతి
- 36 లక్షల మంది ప్రజలు ప్రభావితం
- భారీ వర్షాలతో మునిగిపోయిన హ్యాట్ యాయ్ నగరం

# అంచనాలను మించిన వృద్ధిరేటు

**ముంబై :** భారతదేశ జీడీపీ భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో 5.6% వృద్ధి చెందింది ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. మునుపటి త్రైమాసికంలో 7.8% నుంచి కోలుకుంది. శుక్రవారం (నవంబర్ 28, 2025) నాడు భారతదేశ రెండవ త్రైమాసిక జీడీపీ డేటా విడుదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ ఉఆఖ లేదా స్థిర ధరల వద్ద జీడీపీ రూ.48.63 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.44.94 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు ప్రస్తుత ధరల వద్ద జీడీపీ రూ.85.25 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.78.40 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతోంది.2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ రూ.44.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.41.41 లక్షల కోట్లుగా ఉంది, ఇది 8.1 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు రూ.77.69 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.71.45 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతుంది. 2025-26 ఏప్రిల్-సెప్టెంబర్ (2025-26) లో వాస్తవ స్థిర ధరల వద్ద జీడీపీ రూ. 96.52 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది రూ.2024-25 మొదటి అర్ధభాగంలో రూ.89.35 లక్షల కోట్లు, 8.0 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 మొదటి అర్ధభాగంలో నామమాత్రపు జీడీపీ లేదా ప్రస్తుత ధరల వద్ద ఉఆఖ రూ.171.30 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2024-25 మొదటి అర్ధభాగంలో రూ.157.48 లక్షల కోట్లు, ఇది 8.8 శాతం వృద్ధి రేటును




చూపుతుంది.2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 5.6 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ జిడిపి 8.2 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు ఉఆఖ వృద్ధి రేటు 8.7 శాతంగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ద్వితీయ (8.1 శాతం), తృతీయ రంగం (9.2 శాతం) వాస్తవ జీడీపీ వృద్ధి రేటును 8.0 శాతం కంటే ఎక్కువగా పెంచాయి. ఈ త్రైమాసికంలో స్థిర ధరల వద్ద ద్వితీయ రంగంలో తయారీ (9.1 శాతం), నిర్మాణం (7.2 శాతం) 7.0 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటును నమోదు చేశాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో తృతీయ రంగంలో ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు (10.2 శాతం) స్థిరమైన ధరల వద్ద గణనీయమైన వృద్ధి రేటును కొనసాగించాయి. వ్యవసాయం , దాని అనుబంధ రంగాలు (3.5 శాతం), విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవల రంగం (4.4 శాతం) మధ్యస్థంగా ఉన్నాయి. నిజమైన వృద్ధి2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో వృద్ధి రేటు నమోదైంది. రియల్ ప్రైవేట్ తుది వినియోగ వ్యయం ( 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 7.9 శాతం వృద్ధి రేటును నివేదించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 6.4 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 6.1 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్) వాస్తవ జీడీపీ 8.0 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది.

భారతదేశ (స్థూల దేశీయోత్పత్తి) డేటా అనేది ఒక నిర్దిష్ట కాలంలో భారతదేశ సరిహద్దులలో ఉత్పత్తి చేసిన అన్ని వస్తువులు, సేవల మొత్తం ద్రవ్య విలువను సూచిస్తుంది. త్రైమాసిక అంచనాలను బెంచ్‌మార్క్-సూచిక పద్ధతిని ఉపయోగించి గణాంకాలను నిర్ధారిస్తారు, అంటే, గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే త్రైమాసికానికి అందుబాటులో ఉన్న అంచనాలను రంగాల పనితీరును ప్రతిబింబించే సంబంధిత సూచికలను ఉపయోగించి సంకలనం చేస్తారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుండి సేకరించిన డేటా ఈ అంచనాల సంకలనంలో విలువైన ఇన్‌పుట్‌లుగా పనిచేస్తుంది.శుక్రవారం మూడీస్ రేటింగ్స్ 2025 లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం దేశీయ వృద్ధి దాని ఆర్థిక స్థితిస్థాపకతను బలపరుస్తాయని మూడీస్ తెలిపింది. సెప్టెంబర్ చివరలో రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జీడీపీ వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని పరిశోధన నివేదిక అంచనా వేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయ రంగం మంచి ప్రదర్శన, వాణిజ్యం, హోటల్, ఆర్థిక, రియల్ ఎస్టేట్ వంటి సేవలు కూడా దోహదపడ్డాయి. దేశలో గతంలో అత్యధిక వృద్ధి రేటు 2024 జనవరి-మార్చిలో 8.4 శాతంగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో చైనా జిడిపి వృద్ధి 5.2 శాతంగా ఉండటంతో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. జాతీయ గణాంకాల కార్యాలయం (విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది 2024-25 ఏప్రిల్-జూన్ కాలంలో 1.5 శాతం నుండి పెరిగింది.ఔూ విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తం దేశ జీడీపీ 8.2 శాతం చొప్పున పెరిగింది.

# జనవరి 1న లొంగిపోతాము

**న్యూఢిల్లీ :** ఆయుధాలను వదిలేసేందుందుకు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) డెడ్‌లైన్ ఫిక్స్ చేసుకుంది. ఎంఎంసి సహచరులందరూ జనవరి 1, 2026న సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేసి ప్రభుత్వాలకు ఆయుధాలు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ మేరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు స్పెషల్ జోనల్ కమిటీ (ఎంఎంసి) ప్రతినిధి అనంత్ మరో లేఖ రాశారు. ప్రభుత్వ పునరావాసం కల్పిస్తే లొంగిపోయేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**మావోయిస్టు కమిటీ ప్రతినిధి లేఖలో పేర్కొన్న అంశాలివే..**

'అప్పటి వరకు, 3 రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని, భద్రతా కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని అభ్యర్థిస్తున్నాం. జోన్‌లో ఎక్కడా భద్రతా దళాలు అరెస్టులు లేదా ఎన్‌కౌంటర్‌లు వంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకూడదు. జోన్ అంతటా చెల్లాచెదురుగా ఉన్న మా సహచరులందరితో సంబంధాలు ఏర్పరచుకోవడానికి మేం ప్రయత్నిస్తాము. భద్రతా దళాల కార్యకలాపాలను కొనసాగించడం మాకు అంతరాయం కలిగిస్తుంది. మా ప్రయత్నాలను వేగవంతం చేయకుండా నిరోధిస్తుంది. మా ఆయుధాలను ముక్కలుగా అప్పగించే బదులు, ప్రభుత్వ పునరావాస ప్రణాళికను ఒకేసారి లేదా పెద్ద సంఖ్యలో అంగీకరించి జన జీవన స్రవంతిలో చేరాలనుకుంటున్నాం. ఛత్తీస్‌గఢ్‌లో సతీష్ దాదా, మహారాష్ట్రలో సోను దాదా విషయంలో జరిగినట్లుగా, మేం ఆయుధాలను అప్పగించి, 3 రాష్ట్రాలలో ఒక ముఖ్యమంత్రి లేదా హోం మంత్రి ముందు లొంగిపోతాం. మేం ఆయుధాలను అప్పగించి, వచ్చే నెలలో ఈ మొత్తం ప్రక్రియను శాంతియుతంగా పూర్తి చేయడంలో సపోర్ట్ చేసే రాష్ట్ర ప్రభుత్వం ముందు ప్రధాన స్రవంతిలో చేరడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ మొత్తం ప్రక్రియ శాంతియుతంగా పూర్తి కావడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలని ముఖ్యమంత్రులను అభ్యర్థిస్తున్నాను. భద్రతా దళాలు ఆ తేదీ వరకు కార్యకలాపాలను నిలిపివేసి, ఎన్‌కౌంటర్‌ల



వంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉంటేనే ఇది సాధ్యం.విజయ్ శర్మ (ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర హోంమంత్రి) రేడియోలో మాట్లాడటం మేం విన్నాము. ఈ ప్రయోజనం కోసం 10 నుండి 15 రోజులు సరిపోతాయని అన్నారు. ఆయన ప్రతిస్పందనను మేం గౌరవిస్తాము, కానీ అంత తక్కువ సమయం సరిపోదు. ఆయుధాలను వదులుకుని ప్రధాన స్రవంతిలోకి తిరిగి రావడానికి మేము నిర్ణయించిన ఖచ్చితమైన తేదీకి (జనవరి 1, 2026) ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. మా ప్రతిపాదనలు, డిమాండ్లు చేయాలనుకుంటే, ప్రభుత్వం వాటిని వింటుందని.. అందుకు ప్రయత్నాలు చేస్తుందని తన ప్రకటనలో పేర్కొన్నందుకు విజయ్ శర్మకు మా కృతజ్ఞతలు. ప్రభుత్వానికి కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు, డిమాండ్లను చెబుతాం. ప్రధాన స్రవంతిలో చేరడానికి ముందు లేదా పునరావాసం తర్వాత విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాలు చేర్చుతాము.మిగిలిన రెండు రాష్ట్రాల (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్) ప్రభుత్వాల నుండి మా అభ్యర్థనపై విజయ్ శర్మ నుండి వచ్చిన ప్రతిస్పందనతో మాకు భరోసా రాలేదు. మిగిలిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుండి భరోసా కలిగించే రెస్పాన్స్ కోసం చూస్తున్నాం. విజయ్ శర్మ లాగా, వారు మాకు ప్రతిపాదనలు, డిమాండ్లను అందిస్తే, ప్రజల తరపున మేం ఖచ్చితంగా అలాగే చేయాలనుకుంటున్నాము. ఒంటరిగా వెళ్లి లొంగిపోవద్దు.. ఈ ప్రక్రియ అయ్యే వరకు జోన్ అంతటా ఉన్న మా సహచరులు తమ కార్యకలాపాలన్నింటినీ నిలిపివేయాలి. దానికి అంతరాయం కలిగించే ఎటువంటి ప్రేరణ లేదా చర్యలో పాల్గొనవద్దు. ఈసారి మేము ఖఒఉం వారోత్సవాన్ని పాటించబోం. ఈ వారంలో తన భద్రతా దళాల గస్తీని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము. జోన్ అంతటా ఉన్న అన్ని సహచరులకు మేం ఆడియో విజ్ఞప్తిని జారీ చేస్తాము. దీని గురించి విన్న లేదా తెలుసుకున్న వెంటనే ఒకరినొకరు సంప్రదించడానికి ప్రయత్నించాలని కామ్రేడ్లను అభ్యర్థిస్తున్నాము. స్వయంగా వెళ్లి లొంగిపోవద్దని కూడా కామ్రేడ్లను అభ్యర్థిస్తున్నాము. మనమందరం దీన్ని కలిసి చేయాలి' అని మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో మావోయిస్టు ప్రతినిధి అనంత్ స్పష్టం చేశారు.

# థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను



తరలించినట్లు అధికారులు తెలిపారు. గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

## బుకింగ్ పాస్‌లు ఉన్నవారికే శబరిమలకు అనుమతి!

వర్చువల్ క్యూ, స్పాట్ బుకింగ్ పాస్‌లు ఉన్నవారిని మాత్రమే శబరిమలలోకి అనుమతించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. అలాగే పాస్‌లోని తేదీ, సమయాన్ని అనుసరించాలని జస్టిస్ వి రాజా విజయరాఘవన్, జస్టిస్ కే వి జయకుమార్‌లతో కూడిన దేవస్వం బెంచ్ కూడా ఆదేశించింది. అధిక రద్దీ కారణంగా ఏదైనా అనుచిత ఘటన జరిగితే సహించబోయేది లేదని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుని, పోలీసులను గట్టిగా హెచ్చరించింది ధర్మాసనం. పరిపాలన నిర్లక్ష్యం లేదా అమలులో లోపాల కారణంగా నివారించదగిన అత్యవసర పరిస్థితులకు లక్షలాదిమంది యాత్రికులును బలి చేయకూడదని స్పష్టం చేసింది. అలాగే నకిలీ పాస్‌లతో వచ్చేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని కూడా ఆదేశించింది. కనీసం తేదీని పాటించకుండా వచ్చేవారిని సన్నిధానంలోకి కూడా అనుమతించకూడదని స్పష్టం చేసింది. ముఖ్యంగా బుకింగ్ విధానాన్ని తూచా తప్పకుండా పాటించాలని పేర్కొంది. నిజానికి వర్చువల్ క్యూ ద్వారా బుకింగ్‌లపై ఆంక్షలు ఉన్నప్పటికీ గత కొన్ని రోజులుగా సుమారు లక్ష మంది యాత్రికులు పుణ్యక్షేత్రానికి చేరుకున్నారనే శబరిమల స్పెషల్ కమిషనర్ నివేదిక ఆధారంగా కోర్టు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఇలా ఆదేశాలు జారీ చేసింది. అదీగాక హైకోర్టు కూడా యాత్రికుల సంఖ్యపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే వర్చువల్ క్యూ బుకింగ్‌లు 70,000, స్పాట్ బుకింగ్‌లు 5000 వద్ద ఉన్నాయని, కానీ తనిఖీ చేసేటప్పుడూ..సుమారు 7877 పాస్‌లపై స్పష్టమైన సమాచారం లేదని, స్పెషల్ కమిషనర్ హైకోర్టుకి నివేదించారు.

అలాగే కొందరు నకిలీ పాస్‌లతో వస్తున్నట్లుకూడా హైకోర్టుకి సమాచారం అందింది. ముఖ్యంగా గుంపులు గుంపులుగా వచ్చే చాలామంది యాత్రికుల వద్ద పాస్‌లు లేవని, అమికస్ క్యూరీ తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే కేరళ హైకోర్టు స్వయంగా ఈ కేసుని పరిగణలోనికి తీసుకుని విచారించి ఇలా ఆదేశాలు జారీ చేసింది.

## 4, 5 తేదీల్లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

## ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికేట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు. మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## కర్ణాటక పవర్ పంచాయితీ: మెత్తబడ్డ డీకే శివకుమార్! కీలక వ్యాఖ్యలు



కర్ణాటక పవర్ పాలిటిక్స్‌లో పూటకో ట్విస్ట్ చోటు చేసుకుంటోంది. ఐదేళ్లు తానే సీఎంనంటూ సిద్ధరామయ్య.. అధిష్టానం తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటూ ఇటు డీకే శివకుమార్‌లు పోటాపోటీగా ప్రచారాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఈ పంచాయితీ ఢిల్లీకి రేపోమాపో షిఫ్ట్ అవుతుందనే ప్రచారం ఇవాళ జోరుకుంది. అయితే ఈలోపే.. కర్ణాటక రాజకీయం మరో మలుపు తిరిగింది. పదవీ త్యాగం నేపథ్యంతో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 2004లో అధికారాన్ని త్యాగం చేశారు. తనకు బదులుగా మన్మోహన్ సింగ్‌ను ప్రధానిని చేశారు" అని అన్నారాయన. కర్ణాటకలో అధికార పంపిణీపై ఊహాగానాల వేళ ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ వ్యాఖ్యల ఆంతర్యం ఏంటనే విశ్లేషణ అక్కడ నడుస్తోంది. ఇప్పటికే రాహుల్ గాంధీ రంగంలోకి దిగి కర్ణాటక కాంగ్రెస్ సంక్షోభం మరింత ముదరకుండా మంతనాలు జరుపుతున్నారు. సీఎం మార్పు నిర్ణయాన్ని ఇక సోనియా గాంధీకే వదిలేసినట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంతో అధిష్టానంతో చర్చించేందుకు రేపు ఢిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు వెళ్తారని సమాచారం.

# ట్రెండింగ్‌లో కవిత.. కాంగ్రెస్ రంగుల చీరతో ప్రత్యక్షం

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేతలు కవిత అటెన్షన్ కోసం తమపై ఆరోపణల చేస్తూ ఉంటారని అంటూ ఉంటారు . కానీ రాజకీయాల్లో ఎప్పుడూ ఎలా చర్చనీయాంశమయ్యాలో మాట్లాడకుండానే తన వ్యూహం అమలు చేయగల తెలివైననేత. ఇప్పుడు అంతా ఆమె గురించే చర్చజరుగుతోంది. తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత ధరించిన తెలుపు చీరపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఎరుపు–ఆకుపచ్చ రంగుల డిజైన్ బోర్డర్‌తో అలంకరించిన ఈ చీర, కాంగ్రెస్ పార్టీ కండువా తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ ను గుర్తుచేస్తూ ఉండటంతో అందరూ ఈ అంశంపై చర్చించడం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరైన కవిత చీర ఎంపికే రాజకీయ సంకేతమా అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఃఖీూ అభిమానులు 'కాంగ్రెస్‌కు మద్దతు' అంటూ విమర్శలు గుప్పిస్తుంటే, కొందరు ఇది సాధారణ జాతీయ రంగుల చీర మాత్రమే అని కౌంటర్ ఇస్తున్నారుతెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య–సాక్షి దంపతుల నిశ్చితార్థ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, మెగాస్టార్ చిరంజీవి వంటి



సెలబ్రిటీలు సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. భర్తతో కలిసి కవిత వేడుకు వచ్చారు.

కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కవిత పూర్తిగా ఆఫ్–వైట్ చీరతో బోర్డర్‌లో ఎరుపు–ఆకుపచ్చ డిజైన్‌లు కనిపించాయి. సాధారణంగా పబ్లిక్ ఈవెంట్‌లలో సింపుల్, కలర్‌ఫుల్ చీరలు ధరించే కవిత ఈసారి ఈ డిజైన్ సెలక్ట్ చేసుకోవడంతో అందరి దృష్టి ఆకర్షించింది. ఈ చీర కాంగ్రెస్ పార్టీ జెండా రంగులు తో సమానంగా ఉండటంపై 'హింట్' అని అంటూ స్పెక్యులేషన్స్ మొదలయ్యాయి. ఆమె కాంగ్రెస్‌కు దగ్గరవుతున్నారని అంటున్నారు. కానీ అంతకు ముందు అదే చీరతో ప్రెస్ మీట్ పెట్టి.. బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు. కవిత ఇటీవల ఃఖీూ పార్టీ నుంచి దూరమయ్యారు. హరీశ్ రావు, సంతోష్ కుమార్ వంటి నేతలపై పబ్లిక్‌గా విమర్శలు గుప్పించారు. తన సొంత పార్టీని ప్రారంభించాలని ఆలోచిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరిగింది కానీ కాంగ్రెస్‌లో చేరను అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేసి ఆ తర్వాత ఇలాంటి చీరలో కాంగ్రెస్ నేత ఇంటి ఫంక్షన్ కు వెళ్లడం .. ఆమెకు మాత్రమే సాధ్యం. కవిత కాంగ్రెస్ లో చేరుతారో లేదో కానీ రాజకీయపరంగా ఎలా హాట్ టాపిక్ గా ఉండాలో ఆమెకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని అంటున్నారు.

# 9 వేల ఎకరాలకు మల్టీ-యూజ్ జోన్లు

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ రాజకీయగా కలకలం రేపుతోంది. బీఆర్ఎస్, బీజేపీ నేతలు దీన్ని 5 లక్షల కోట్ల స్కాంగా ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ భూములను మల్టీ–యూజ్ జోన్లుగా మార్చడం, సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్ రేట్లలో కేవలం 30 నుంచి 0 శాతం చెల్లింపుతో రెగ్యులరైజేషన్ అనుమతించడం ఈ పాలసీలో కీలకం. ఊఎబుఖ అంటే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ాఖీఖీ లోపల బాలనగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఆజమాబాద్ వంటి ప్రాంతాల్లో 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, పార్కుల్లో 9,292 ఎకరాల భూములను మల్టీ–యూజ్ జోన్లుగా అంటే రెసిడెన్షియల్, కమర్షియల్, మిక్స్–యూజ్ మార్చడానికి అనుమతించే పాలసీ. పాత ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఆధునికీకరించి, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా మారుస్తమమని ప్రభుత్వం చెబుతోంది. భూమి యజమానులకు ఫ్రీహోల్డ్ హక్కులు, మల్టీ–యూజ్ అనుమతులు ఇస్తారు. అప్లికేషన్లు 7 రోజుల్లో ప్రాసెస్, 7 రోజుల్లో అప్రూవల్, 45 రోజుల్లో పూర్తి రెగ్యులరైజేషన్ చేస్తారు. తెలంగాణలో పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం భూములు 1960ల నుంచి ఇస్తున్నారు. హైదరాబాద్ స్టేట్ సమయంలో పారిశ్రామిక అభివృద్ధికి భూములు సబ్సిడీ రేట్లకు కేటాయించారు. అప్పట్లో పెట్టిన షరతు ప్రకారం వాటిని పారిశ్రామిక వినియోగానికి మాత్రమే ఉపయోగించాలి. 2 బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి భూములు 'ఫ్రీహోల్డ్' హక్కులతో మార్చారు. కానీ మల్టీ–యూజ్ కన్వర్షన్‌లకు కఠిన నిబంధనలు విధించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ ధరకు.. మల్టీ యూజ్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణియంచారు. ఇండస్ట్రియల్







భూముల్లో టాక్సిక్ పొల్యూషన్ ఉందని అందుకే మా పాలసీలో ఇన్‌ఫ్రా, గ్రీన్ స్పేస్‌లు బిల్డ్ చేస్తాం అని ప్రభుత్వం చెబుతోంది. ఊఎబుఖ అమలు అయితే, రాష్ట్రానికి పన్నెండు వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ భూములను మార్కెట్ రేటులో ముప్పై శాతం మొత్తానికే ఇవ్వడం స్కాం అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలా తక్కువ ధరకే రిజిస్ట్రేషన్ చేయడం వల్ల 5 నుంచి 6 లక్షల కోట్ల నష్టం స్తుందని చెబుతున్నారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. పంచాయతీ ఎన్నికల ముందు వివాదం తీవ్రమవుతోంది. ఫ్రీహోల్డ్ పేరుతో బీఆర్ఎస్ జీవోలు ఇచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు వాటిని బయట పెట్టారు. ప్రభుత్వాలు నిజంగా కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు వాటి గురించి ప్రజలేమను కుంటున్నారన్నదానిపై చర్చ పెడతారు. ప్రజల మద్దతు లభిస్తుందనుకుంటే ధైర్యంగా ముందడుగు వేస్తారు. కానీ ప్రభుత్వం వివాదాస్పదం అవుతుందని తెలిసి కూడా..విపక్ష పార్టీలు బయట పెట్టే వరకూ ప్రజలకు తెలియకుండా సీక్రెసీ మెయిన్ టెయిన్ చేస్తోంది. ఫలితంగానే ప్రభుత్వానికి చిక్కులు వస్తున్నాయి. ఫలితంగా సమర్థించుకోలేకపోతోంది. స్కాం జరుగుతుందేమో అని సామాన్య ప్రజలు భావించేలా చేస్తోంది.

# బ్రదర్స్ మధ్య డీసీసి చిచ్చు

**నల్గొండ :** తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త డీసీసీల నియామకం చిచ్చు రేపింది. చాలాచోట్ల అసంతృప్తి రచ్చకెక్కినప్పటికీ? నల్లగొండ డీసీసీ ఎపిసోడ్ మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. సొంత జిల్లాలో మాట నెగ్గించుకోవాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..అధిష్టానం నిర్ణయానికి ఓకే చెప్పాలని రాజగోపాల్ రెడ్డి.. చెరో విధంగా రెస్పాండ్ అవడం చర్చకు దారితీస్తోంది.పున్నా కైలాష్ నేతకు నల్గొండ డీసీసీ పగ్గాలు అప్పగించిన వేళ మంత్రి కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య కోల్డ్ వార్ న్యూస్ హెడ్ లైన్‌గా మారింది. కైలాష్ నేతను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించడంపై మంత్రి వెంకట్ రెడ్డి గుర్రుగా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతిస్తున్నారు.డీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన పున్నా కైలాష్ నేతను పార్టీ నుంచే తీసేయాలని జిల్లాకే చెందిన మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేస్తుండటం ఇప్పుడు హాట్టాపిక్గా మారింది. మంత్రి ఈ స్థాయిలో ఫైర్ కావడానికి కారణం లేకపోలేదట. నల్లగొండ డీసీసీగా తన ప్రధాన అనుచరుడు గుమ్మల మోహన్ రెడ్డికి ఇప్పించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేశారు. మోహన్ రెడ్డికి దక్కకపోగా.. గతంలో తనపై తీవ్రమైన విమర్శలు చేసిన పున్నా కైలాష్ నేతకు రావడంతో జీర్ణించుకోలేకపోతున్నారట. సేమ్ టైమ్ పున్నా కైలాష్ గతంలో తనను ఉద్దేశించి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుండటంతో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇంకా రగిలిపోతున్నారట. అప్పుడెప్పుడో తనపై విమర్శలు చేసిన కైలాష్ నేతపై ఇప్పుడు పోలీస్ కంప్లైంట్ ఇస్తానని..ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించాలంటూ నేరుగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కోమటిరెడ్డి లేఖ రాయడం ఇప్పుడు జిల్లాలో కాకరేపుతోంది.కొత్త డీసీసీ నియామకంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రియాక్షన్ ఇలా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



తీరు మరోలా ఉంది. డీసీసీ ప్రెసిడెంట్ గా పున్నా కైలాష్ నేత ఎంపికను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతించారు. కైలాష్ నేతను రాజగోపాల్ రెడ్డి ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని అభినందించారు. డీసీసీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అన్న అలా..తమ్ముడు ఇలా తీరుగా రియాక్ట్ అవడంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.అన్నదమ్ముల మధ్య ఏమైనా గ్యాప్ వచ్చిందా అనే టాక్ వినిపిస్తుంది. మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి కాస్త గట్టిగానే పట్టుబడుతున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలంటే..వెంకట్ రెడ్డిని తప్పించాలని షరతు పెట్టిందట ఏఐసీసీ. త్వరలో జరిగే క్యాబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని.. టాక్ వినిపిస్తోంది.రాజగోపాల్ రెడ్డిని తీసుకుంటే.. నల్లగొండ కోటాలో మూడు మంత్రి పదవులు కానున్నాయి.

పైగా ముగ్గురు రెడ్డి సామాజికవర్గం నేతలు అవుతారు. దాంతో వెంకట్ రెడ్డిని తప్పిస్తారనే గుసగుసలు మొదలయ్యా యి. ఈ నేపథ్యంలో పార్టీ తీసుకునే నిర్ణయాలపై సానుకూలం గా రియాక్ట్ కావాలని రాజగోపాల్ భావిస్తున్నారట. ఎట్ ది సేమ్ టైమ్..నల్లగొండ జిల్లా పాలిటిక్స్లో తన ముద్ర ఉండాలని తహతహ లాడుతున్నారట వెంకట్ రెడ్డి.ఉమ్మడి జిల్లాలో 13 నియోజకవర్గాలు ఉంటే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు మినహా..జనరల్ పది నియోజకవర్గాల్లో బీసీలకు ఒక్కటి మాత్రమే ఇవ్వగలిగారు. ఆలేరు మినహా మిగతా జనరల్ సీట్లలో రెడ్లకే అవకాశం ఇచ్చారు. బీసీలకు ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వనందున..పార్టీ పదవుల్లో పెద్దపీట వేశారని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మూడు కొత్త జిల్లాలు ఉంటే రెండు జిల్లాలకు బీసీ నేతలను డీసీసీ ప్రెసిడెంట్గా నియమించారు.మిగతా వాటి సంగతి ఎలా ఉన్నా..నల్లగొండ డీసీసీ వ్యవహారం పెద్ద దుమారమే రేపుతోంది. ఈ ఎపిసోడ్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హంగామా చేస్తున్నా పార్టీ రాష్ట్ర నాయకత్వం సైలెంట్గా గమనిస్తోంది. ఇదేసమయంలో మంత్రి కోమటిరెడ్డితీరును నిరసిస్తూ పున్నా కైలాష్ నేతకు మద్దతుగా బీసీ సంఘాలు సైతం రంగంలోకి దిగడం రచ్చ రాజేస్తోంది. ఈ వ్యవహారాన్ని హస్తం పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారో వేచి చూడాలి.

## ఈ దశలో స్టే విధించలేం

-మొదటిపేజీ తరువాయి

సామాజికవర్గంలో ఏ, బీ, సీ, డీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్ విచారణ చేపట్టిన హైకోర్టు ఇదివరకే తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలైనందున, ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని స్పష్టం చేసింది. తెలంగాణ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్ల ప్రక్రియ సైతం ప్రారంభమైంది. డిసెంబర్ 11, 14, 17 తేదీలలో మూడు దశలలో తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు షెడ్యూల్ ప్రకటించారు.

**12,733 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు..**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 3దశల్లో జరగనున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబర్ 27న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎన్నికలు మొత్తం 545 మండలాలు, 12,733 గ్రామాల్లో జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకుంటారు. తొలి విడతకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.

మొదటి దశ పోలింగ్ డిసెంబర్ 11న జరిగి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలై ఫలితాలు ప్రకటిస్తారు. రెండో, మూడో దశలు డిసెంబర్ 14, 17 తేదీల్లో జరగనున్నాయి. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల్లో మొదటి దశలో 200 మండలాలు, రెండో దశలో 200 మండలాలు, మూడో దశలో మిగిలిన 145 మండలాల్లో పోలింగ్ జరుగుతుంది. కౌంటింగ్ ప్రతి దశలో అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమై, సాయంత్రం 5 గంటలకు ముందే ఫలితాలు ప్రకటిస్తారు. ఈ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఊా ఓబ 46 జారీ చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు నిర్ణయించింది. ఈ కేటాయింపులు కులాలు, జనాభా ఆధారంగా జరిగాయి, మహిళలకు 50% రిజర్వేషన్లు లాటరీ విధానంతో ఖరారు చేశారు.

రెండో దఫా: నామినేషన్ల స్వీకరణ ? నవంబర్ 30 పోలింగ్ ? డిసెంబర్ 14 (శనివారం)

మూడో దఫా: నామినేషన్ల స్వీకరణ ? డిసెంబర్ 3 పోలింగ్ ? డిసెంబర్ 17 (మంగళవారం)

మూడు దఫాల్లోనూ పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. పోలింగ్ ముగిసిన వెంటనే అదే రోజు సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఎస్ఈసీ ప్రకటించారు.

## దీక్ష పేరుతో నాటకం.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు వచ్చింది ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు.

విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు.

**బీసీ రిజర్వేషన్లపై...**

బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం అడ్డు పడుతోంది బీజేపీ అని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు.

**తెలంగాణకు రండి..**

హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

## హైదరాబాదీ రుచులకు గ్లోబల్ గుర్తింపు..

**హైదరాబాద్ :** ప్రపంచంలోని ఉత్తమ 100 నగరాల జాబితాలో భారత్‌కు చెందిన నాలుగు ప్రధాన నగరాలు స్థానం దక్కించుకున్నాయి. వాటిలో బెంగళూరు, ముంబై, ఢిల్లీతో పాటు హైదరాబాద్ కూడా గ్లోబల్ టాప్–100లో నిలిచింది. సాంకేతిక విస్తరణ, ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ అవకాశాలు, నగర జీవనశైలిలో వేగవంతమైన మార్పులు.. ఇవి హైదరాబాద్‌కు ఈసారి కీలకమైన ప్లస్ పాయింట్లుగా మారాయి. ప్రపంచ వ్యాప్తంగా బెస్ట్ నగరాల జాబితో బెంగళూరు 29వ స్థానం, ముంబై 40వ స్థానం, ఢిల్లీ 54వ స్థానం సాధించగా.. హైదరాబాద్ 82వ స్థానంలో నిలవగా.. దేశవ్యాప్తంగా నాల్గవ బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, కోల్‌కతా వంటి పాత మెట్రో నగరాలను వెనక్కు నెట్టి ఈ స్థానం పొందడం ప్రత్యేకంగా మారింది.హైదరాబాద్ కేవలం ఐటీ, బిజినెస్ హబ్ మాత్రమే కాదు.. ప్రపంచ ఫుడ్ మ్యాప్‌లో కూడా తనదైన స్థానం సంపాదిస్తోంది. 'టేస్ట్ అట్లాస్' విడుదల చేసిన టాప్ 100 టేస్టీ సిటీల జాబితాలో హైదరాబాద్ 50వ స్థానంలో నిలిచింది. బిర్యానీ, ఇరానీ టీ, హలీమ్, ఉస్మానియా బిస్కెట్ ఇలాంటి వంటకాల ప్రత్యేక రుచులు ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. మొఘలాయి, అరబిక్, పర్షియన్, టర్కిష్ వంటకాల ప్రభావంతో హైదరాబాదీ ఫుడ్ కల్చర్‌కు ఈ గుర్తింపు మరింత బలం చేకూర్చిందిఇక ప్రపంచంలో టాప్–10 బెస్ట్ సిటీస్ సిటీస్ జాబితాకు వస్తే క్యాపిటల్ ఆఫ్ క్యాపిటల్స్'గా పేరున్న లండన్ మళ్లీ మొదటి స్థానాన్ని దక్కించుకోగా.. తర్వాతి స్థానాల్లో న్యూయార్క్, ప్యారిస్, టోక్యో, మాడ్రిడ్, సింగపూర్, రోమ్, బెర్లిన్ ఉన్నారు. అభివృద్ధి, వినోదం, పర్యాటకం, జీవనశైలి అన్ని విభాగాల్లో ఈ నగరాలు ప్రపంచంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి.భారతదేశంలో బెంగళూరు టాప్ లో నిలిచింది. టెక్ ఎకోసిస్టం, విస్తరించిన కార్పొరేట్ బేస్ వల్ల బెంగళూరు 29వ స్థానాన్ని సాధించింది. ఉద్యోగాలు, సాంస్కృతిక కార్యకలాపాలు, ఇన్నోవేషన్ కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై 40వ స్థానంలో నిలిచింది. రాజకీయ ప్రభావం, రవాణా కనెక్టివిటీ, అభివృద్ధి చెందుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా ఢిల్లీ 54వ స్థానంలో నిలిచింది. ఇక టెక్నాలజీ విస్తరణ, ఐటీ సేవల కేంద్రంగా ఎదుగుతున్న హైదరాబాద్ 82వ స్థానంలో సాధించింది. మరోవైపు.. దేశంలోనే పెద్ద సిటీగా హైదరాబాద్ నిలిచింది. మరోవైపు.. చెన్నై, కోల్‌కతా వంటి నగరాలనుసైతం పక్కన పెట్టి హైదరాబాద్ ముందంజలో నిలిచింది.రోజురోజుకూ హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్ మరింత బలపడుతోంది ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరుసగా మెరుగైన స్థానాలు సాధించడం హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిని మరో మెట్టుపైకి తీసుకెళ్తోంది.

# 30న కల్లూరులో జరుగు టిఎస్ యుటిఎఫ్ సమావేశాలను జయప్రదం చేయండి

**జిల్లా కార్యదర్శి:డిఎస్ నాగేశ్వరరావు**




**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూర్ నవంబర్ 28: 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు కల్లూరు నందు జరుగుచున్నాయని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాలలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మా చేతులపై విస్తృత సమావేశాల గోడ పత్రికలను (పోస్టర్లను), కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విస్తృత సమావేశాలకు ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవానీ తదితరులు హాజరవుతారని తెలియజేశారు .సమావేశంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొంది స్తామని, కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు రామచంద్, మూడ్. పుల్లయ్య, ఉపాధ్యక్షులు వి.శ్రీదేవి,జె.పుల్లయ్య, యుటిఎఫ్ నాయకులు శంకర్రావు,ఎం. నాగేశ్వరరావు,వర్జీనియా, హాతీరామ్, శ్రీధర్,రవి కిరణ్, చంద్ర ప్రకాష్,శ్యాం కుమార్, భీమ్ సింగ్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్టుగా మారింది






**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం :** దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామం అగ్రికల్చర్ డిపార్మెంట్లో లోపాలు ఉన్నాయని అధికారులు తెలియజేయడం జరిగింది మొన్నటికి మొన్న ధాన్యం కొనుగోలు చేయట్లేదని నేరుగా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే సివిల్ సప్లై డిపార్మెంట్ కదిలి రైతుల దగ్గరకు రావడం జరిగింది మీ సమస్య మేము అర్థం చేసుకున్నామని చెప్పి దగ్గరలో కోరుకొండ గోకవరం రాజానగరం సంబంధించిన రైస్ మిల్లులను యాడ్ చేయడం జరిగింది మిల్లర్స్ కు ఫోన్ చేసి వెహికల్స్ పంపించమని రైతులు అడగగా మిల్లర్స్ వారు బళ్ళు పంపించడం జరిగింది. వచ్చిన వెహికల్స్ తీరా లోడు వేశాక లోడ్ అయితే వేశారు కానీ డేటా ఇష్యూ అంటూ లోడ్ మీద ఉన్న వెహికల్స్ ను మిల్లు వద్దకు పంపించే డేటా జీరోగా చూపిస్తుందని చెప్తున్నారు మరికొన్ని దూర ప్రాంతమైన మిల్లులు వెస్ట్ గోదావరి చూపిస్తుంది ప్రభుత్వ అధికారులు వెనక నుయ్యి ముందు గొయ్యి అన్నట్టుగా వ్యవహరించడం సరికాదని మరి ఒకసారి రైతులు హెచ్చరిస్తున్నారు ఇలా అయితే మాకు ఏం చేయాలో తెలియదని రైతులు ఆందోళన చెందుతున్నారు సివిల్ సప్లై డిపార్మెంట్ దీనికి వెంటనే స్పందించి దగ్గరలో ఉన్నటువంటి మిల్లులు తాలూకా డేటా రివిల్ చేయాలని రైతులు కోరుతున్నారు సివిల్ సప్లై మీరు అమ్మేసుకున్నారుగా మీకు సంబంధం ఏమిటి అని రైతుల మీద ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు వచ్చిన వెహికల్స్ రైతుల మీద వచ్చి 30 గంటలు అవుతుంది ఇప్పటివరకు లోడు వేసిన వెహికల్స్ లోడ్ తో ఉంటే వెహికల్ డామేజ్ అవుతుందని లోడు దింపే యవలసిందిగా డ్రైవర్స్ వాళ్ళు చెప్తున్నారు ఇందుకూరుపేట రైతులు సంఘ

# అరకు సంతలో రైతులకు న్యాయధరలు హామీ

**రైతు పంటలకు గిట్టుబాటు ధర తప్పనిసరి వర్తకులకు స్పష్టమైన సందేశం**

**అరకు మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ కంబిడి,జ్ఞాన ప్రకాశ్**

**సామాన్యుడి అస్త్రం అరకు :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లో జరిగిన వారపు సంతలో ఈరోజు రైతులను ప్రత్యక్షంగా కలుసుకున్న అరకు ఏఎంసీ వైస్ చైర్పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ , పంటల కొనుగోలు పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గ్రామీణ రైతులు తమ శ్రమతో పండించిన కాఫీ, అల్లం, రాగులు వంటి పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సంతలోని వర్తకులతో మాట్లాడిన జ్ఞాన ప్రకాష్ , రైతుల పట్ల న్యాయం చూపాలని, మార్కెట్లో ఉన్న డిమాండ్ను అబద్ధం చేసి తక్కువ ధరలకు కొనుగోలు చేసే ప్రయత్నాలు సహించబోమని తెలిపారు. రైతులు సంవత్సరాంతాలు కష్టపడి పండించే పంటలకు నిజమైన విలువ దక్కేలా ఏఎంసీ పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. సంతలో వచ్చిన పలు రైతులు తమ సమస్యలను వైస్ చైర్పర్సన్కు తెలియజేయగా, వాటిని పరిష్కరించేందుకు అధికారులతో వెంటనే మాట్లాడినట్లు సమాచారం. గిరిజన ప్రాంతమైన అరకు లోని రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఆయన వివరించారు. సంతను సందర్శించిన తరువాత జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ....."రైతు లాభపడే విధంగా మార్కెట్ వ్యవస్థ సాగాలి. పంటలకు గిట్టుబాటు ధర అందించటం మా ముఖ్య బాధ్యత." అని పేర్కొన్నారు. రైతులు ఆయన పర్యటనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను నేరుగా వినడం, వర్తకులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.



# గూడ గ్రామంలో స్వచ్ఛ జలధార సర్పంచ్ సరోజ కుమారి నేతృత్వంలో కొత్త బోర్ ప్రారంభం

**త్రాగునీటికి తెర తొలగింది ప్రజల సమస్యలపై స్పందించిన స్థానిక ప్రజాప్రతినిధులు**

**గ్రామ అభివృద్ధి మా లక్ష్యం అరకు ఏఎంసీ వైస్ చైర్పర్సన్ జ్ఞాన ప్రకాశ్ హామీ**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూడ గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈరోజు కొత్త బోర్ను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు నిత్యం ఇబ్బందులు కలిగిస్తున్న నీటి కొరతను గుర్తించిన సర్పంచ్ కంబిడి సరోజ కుమారి ప్రత్యేక చొరవతో ఈ పనిని ప్రారంభించటం గ్రామంలో అభివృద్ధి సంకేతంగా పలువురు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ సరోజ కుమారి నేతృత్వంలో గ్రామంలోని కీలక ప్రాంతంలో బోర్ త్రవ్వక కార్యక్రమం జరుగగా, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నీటి సమస్యతో ఇబ్బంది పడ్డ ప్రజలకు ఈ కొత్త బోర్ ఉపశమనం కలిగించనుందనే ఆశాభావం వ్యక్తమైంది. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఏఎంసీ వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. ...,"గ్రామ అభివృద్ధి అనేది మాటలకే పరిమితం కాదు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కరించడం మా బాధ్యత. గూడ గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతీ కార్యక్రమానికి మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. అదే సందర్భంలో సర్పంచ్ సరోజ కుమారి మాట్లాడుతూ, "గూడ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామ ప్రజల అవసరాల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతాం" అని తెలిపారు. నీటి బోర్ ప్రారంభంతో గ్రామ ప్రజలు హర్షోత్సాహాలు వ్యక్తం చేస్తూ, సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక మైలురాయి అని పేర్కొన్నారు.




## జిల్లాస్థాయిలో మెడల్స్ సాధించిన పల్లగుట్ట విద్యార్థినిలు




**సామాన్యుడి అస్త్రం జనగామ** ఈనెల 28న జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన అస్మిత అథ్లెటిక్స్ 2025-2026 పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి 60 మీటర్స్ ఈవెంట్లో చిదురాల ఆర్యన గోల్డ్ మెడల్, జూనియర్స్ ట్రయతలాన్ లో జీడి ప్రీతి సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎల్లంభ ట్ల విజయకుమార్ మరియు వ్యాయమ విద్యా దర్శకులు దేవ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థినిలు జాతీయస్థాయిలో జరిగే శిక్షణా కేంద్రానికి ఎంపిక అయ్యే అవకాశాలున్నాయి.ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు

## నాయకంటి పతిక్ష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** నాయకంటి పతిక్ష్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు నాయకంటి ప్రవీణ్ మాధవి జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పతిక్ష్ కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు మీ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా ఏదైనా కానీ మీ గ్రామస్థాయి పట్టణ స్థాయి నియోజకవర్గస్థాయిలో యువత ప్రజలు ఏకతాటిపై వచ్చి నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చి భారత దేశంలో ఆకలి చావులో లేకుండా నియంత్రణే లక్ష్యంగా భాగస్వాములు కావాలని సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ బింగి నరసింహులు, రొడ్డ కృష్ణ, ఎండి అప్రోచ్, ఉల్లెంగుల మణీ, తుంగ సతీష్, పల్లె హరీష్ ,వంశీ, ఎండి అజిత్ తదితరులు పాల్గొన్నారు అన్ని దానాల్లో గొప్పది అన్నదానం గుప్పెడు అన్నంతో మనిషిని బతికించండి

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా అర్జుల సునీత సుధాకర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ** తరిగొప్పుల ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అర్జుల సునీత సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరిగొప్పుల కేంద్రంలో జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో సర్పంచి అభ్యర్థిగా అవకాశం వచ్చినందున పోటీ చేయడానికి బరిలో ఉంటున్నానని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని, నిత్యం గ్రామంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం తనకు ఓటు వేసి ప్రజలు గెలిపించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోరే ఏకైక పార్టీ ప్రజల మద్దతు ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు

## హుజురాబాద్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :**హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుం ట రహదారిపై గల కూడలి లో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపెల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ప్రణవ్ మాట్లాడుతూ "అక్షరయోధుడు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని ఆకట్టుకున్నారు. చదువు ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, పూలే దంపతులు విద్య హక్కు అందరికీ చేరేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, సందెల వెంకన్న, బుర్ర కుమార్, ఉపాధ్యక్షులు మార్త రవీందర్, మధు, చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, డైరెక్టర్లు మాచర్ల నరేష్, పూర్ణచందర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, రామ్ రాజేశ్వర్, రాజ్ కుమార్, సొల్లు బాబు, ఎర్ర రవీందర్, బీఆర్ గౌడ్, కేఆర్ బిక్షపతి, మిడిదొడ్డి రాజు, అలాగే వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**
**పిజిఆర్ఎస్ కు 112 అర్జీలు**
**జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు నవంబర్ 28 : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 112 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐ టీ డి ఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐ టీ డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ తో పాటు.. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ , అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , పాడేరు సబ్ కలెక్టర్ (ఇన్ ఛార్జ్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్ధనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని , అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ , సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ , పౌర సరఫరాలు , ఆరోగ్య , అగ్రికల్చర్, విద్యాశాఖ , స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి , పంచాయతీ రాజ్ శాఖ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని , సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కేంద్రం ద్వారా సమస్యలు పరిష్కరించడానికి జిల్లా అధికారుల స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి జిల్లా అధికార యంత్రాంగానికి నివేదించాలన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని దుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ దుంబ్రిగుడ గ్రామం పోరాపు . దిలీప్ కుమార్ , తండ్రి పోరాపు . కొండలరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనారోగ్యంతో చనిపోయారు . కుటుంభ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా విద్యార్హతలు తగ్గట్టుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం త్వరగా ఇప్పించవలసినదిగా విన్నవించారు .కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ రామాపురం గ్రామస్తురాలు కింజేటి లక్ష్మి తమకు ఉన్న మూడు ఎకరాల భూమిని వేరే వ్యక్తులు అక్రమించు కొంటున్నారని ఆక్రమణదారులు చెర నుండి తమ భూమిని విడిపించాలని విన్నవించారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ చవటపు గ్రామస్తులు కె. నాగేశ్వరరావు , మంగు , రాము , సింహాచలం గ్రామంలో వాగు పొంగినపుడు గ్రామ సచివాలయానికి వెళ్ళడానికి పది కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సివస్తుందని వాగుపై బ్రిడ్జి నిర్మించడం ద్వారా దురాభారం తగ్గుతుందని , గ్రామంలో కాఫీ పంట పండించే రైతులకు ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. దుంబ్రిగుడ మండలం కొర్ర పంచాయతీ కొర్ర గ్రామస్తులు సోనబారికి బాలరాజు , కృష్ణ , సుధ , సదానందం గ్రామంలో కొత్త త్రాగు నీటి ట్యాంక్ నిర్మించినా ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేయాలనీ , కొత్త సీ సీ రోడ్లు నిర్మించి , డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని , గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. హుకుంపేట మండలం అండిభ పంచాయతీ అందిభ గ్రామం తామర్ల సత్యనారాయణ , సర్పంచ్, అండిభ గ్రామం నుండి రామచంద్రాపురం వరకు మూడు కిలోమీటర్ల పరిధి బి టి రోడ్డు , మొంథా తుఫాన్ కి ధ్వంసమైందని మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయలని అర్జీ సమర్పించారు . జీ కే వీధి మండలం లగోరిపేట పంచాయతీ తూరు మామిడి గ్రామం శెట్టి. వెంకటరమణ గ్రామస్తుడు గ్రామంలో ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమణదారులు చెర నుండి విడిపించాలని అర్జీ సమర్పించారు . పాడేరు మండలం పాడేరు పంచాయతీ లోచలపుట్టు గ్రామం దారకొండ. నాగలక్ష్మి ఏఎన్ఎం చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారు . కుటుంభ పోషణ కష్టముగా ఉంది కాబట్టి ఏదైనా ఉద్యోగ బృతి కల్పించమని కోరారు జి . మాడుగుల మండలం వాజోర పంచాయతీ కొర్రపాడు గ్రామం జి . వెంకట్ గ్రామంలో మరణించిన ఆశ కార్యకర్త స్థానంలో కొత్తవారిని నియమించమని కోరారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఏ పిడి వి. మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు





**సామాన్యుడి అస్త్రం హుజూరాబాద్ :**హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర పరిణామాలకు దారితీశాయి. ఆయన మాటలు కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆగ్రహాన్ని రగల్చాయి. శుక్రవారం రోజున నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాల ప్రధాన కూడళ్లలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు దగ్గం చేశారు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ ఆందోళనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం రాజకీయాల్లో అనాగరికతకు నిదర్శనమని మండిపడ్డారు. “రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత హుందాగా ప్రవర్తించడం నేర్చుకోవాలి. ముఖ్యమంత్రిని తప్పుబడుతూ చిల్లర రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోము. ఇంతకూ మార్పు రాకపోతే భౌతికస్థాయిలో ఎదుర్కొనాల్సి వస్తుంది” అని హెచ్చరించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా చెక్కులు ఇవ్వడం వెనుక భయమే అని కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. “పైకి గద్దలా రుస్తూ లోపల మాత్రం భయం పట్టుకున్నట్టున్నాడు కౌశిక్ రెడ్డి” అని విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే అధికార నివాసాన్ని పార్టీ ఆఫీసుగా మార్చుకొని ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కుతున్నాడని ఆరోపించారు. “హుజూరాబాద్ అభివృద్ధి పేరుతో ఒక రూపాయి నిధులు కూడా సాధించలేక, ఓట్లు వేయకపోతే చస్తాం అంటూ సెంటిమెంట్ డైలాగులు కొట్టిన వ్యక్తి ఇప్పుడు నియోజకవర్గ పరువు తీస్తున్నాడు” అని విమర్శలు గుప్పించారు. “ఇకపై హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తాం” అని కార్యకర్తలు హెచ్చరించారు. ఈ ఆందోళన ల్లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# బీసీల కళ్లలో మట్టి

**కాంగ్రెస్ పార్టీని బీసీ వర్గాలు బొంద, పెట్టడం కాయం ఈటల రాజేందర్**

**స్థానిక ఎన్నికల, గ్రామ,ప్రజల,అభ్యర్థుల మధ్య ఉన్న బంధమే కీలకం,ఈటెల**



**సామాన్యుడి అస్రం కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, మండల నాయకులతో సమావేశమైన మల్కాజ్గిరి,ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మీడియా, పత్రికేయులతో మాట్లాడుతూ ఆయన, “బీసీలను మోసం చేసింది కాంగ్రెస్” ప్రభుత్వమే, ఈటల “అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం బీసీల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ చివరకు రెండు సంవత్సరాలు డ్రామాలు ఆడి బీసీల కళ్లలో మట్టికొట్టింది.” “ఎన్నికలు సమీపిస్తున్నా సరైన ఏర్పాట్లు లేవు. సర్వర్లు పనిచేయడం లేదని బీసీలకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు.” “కొన్ని జిల్లాల్లో 17%, మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఇది బీసీలకు తీవ్ర అవమానం.” “బీసీ వర్గాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. సర్పంచుల బిల్లులు ఇవ్వని ప్రభుత్వం,గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటికీ బిల్లులు విడుదల చేయలేదు. “చాలామంది ఆర్థిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గ్రామాల్లో తిరిగి పోటీ చేయడానికి భయపడే పరిస్థితి తెచ్చారు. రేపే నామినేషన్ల చివరి రోజు చాలా ఊర్లలో బతిమిలాడి నామినేషన్లు వేయించే పరిస్థితి. స్థానిక సంస్థలను బతికించాలి,ఇప్పటికైనా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకొని స్థానిక సంస్థలను కాపాడాలి. “గ్రామపంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు. చౌరస్తా బల్బులు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ బిల్డింగ్, గ్రామ సిబ్బంది జీతాలకు కూడా కేంద్ర నిధులే ఆధారం. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కేంద్రం నుండి మరింత నిధులను తీసుకురాగలమని ప్రజలకు హామీ ఇస్తున్నాను. హుజరాబాద్ లో 107,గ్రామపంచాయితీలు, కీలక ఎన్నికలని ఈటల పేర్కొన్న ఈటల, 25 ఏళ్లుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతీ పదవి, ప్రతీ ఎన్నికలో మా వారినే ప్రజలు గెలిపిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు గెలవకపోతే గెలవడం అంత సులభం కాదు. గ్రామాలు,ప్రజలు, అభ్యర్థుల,మధ్య ఉన్న బంధమే కీలకం. నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్తాను,నామినేషన్ల విస్తరణ పూర్తయ్యాక ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలకు అప్పీల్ చేస్తా. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని ఇప్పుడు గెలిపించుకోవడం నా బాధ్యత. మీ మధ్య నోట్లో నాలుకలా ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను మీరు గెలిపించాలని వినమ్రంగా కోరుతున్నాను.” “మీరు మెచ్చిన, నమ్మిన, మంచి ప్రజాసేవ చేసే నాయకులను మాత్రమే అభ్యర్థులుగా పెట్టడానికి ప్రయత్నిస్తున్నాం. కాంగ్రెస్, రెండూ రెండే. ప్రజల సమస్యలపై రెండూ ఒకే విధంగా ప్రవర్తిస్తున్నాయి.

## జీర్ణకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ లో కళాశాలలో శ్రమదానం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులతోపాటు క్రీడా మైదానం అభివృద్ధికి కృషిచేసిన ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా కళాశాలలో శుక్రవారం శ్రమదానం చేశారు. గ్రామంలోని యువకులు, విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. క్రీడా ప్రాంగణంలో ముళ్లకంప తొలగించి, చుట్టూ డోజర్‌తో వాకింగ్ ట్రాక్ శుభ్రం చేయించారు. కళాశాలతోపాటు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు, వన మహోత్సవం చేపడుతున్న వైద్యులు నాగేశ్వరరావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం, గ్రామస్థులు కె.కోటేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, నరేంద్రబాబు, నసీర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో తాగునీటి సమస్య గురించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతిపత్రం



**సామాన్యుడు అస్త్రం తూర్పుగోదావరి :** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా ప్రజా దర్బార్ లో మండలంలో సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సమస్య పై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతిపత్రం సమర్పించిన మహిళలు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో ఫోన్లో మాట్లాడి. సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు

## పాడేరు జాబ్ మేళా విజయవంతం 115 అభ్యర్థుల్లో 49 మందికి ఎంపిక

**నిరుద్యోగ యువతకు అవకాశాల వర్షం ఏపీ ఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా**




**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్డిసి,) జి ఎం ఆర్,పాలిటెక్నిక్ కాలేజీ ,పాడేరు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి అధికారి డా.పి . రోహిణి మాట్లాడుతూ , చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళ కి 115 మంది అభ్యర్థులు అటెండ్ అయ్యారు , వీరిలో పలు కంపెనీలకు 49,మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు . ఈ జాబ్ మేళా లో మెడిప్లస్, అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్పోర్ట్, డైకిన్, టాటా ఎలక్ట్రానిక్స్, ఇలా ప్రముఖ కంపనీలు పాల్గొంఉన్నాయి. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు హరి బాబు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ డా”పి .రోహిణి జిల్లా నైపుణ్యభిృద్ది అధికారి,ఏపీ ఎస్ఎస్డిసి,పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** :మన ఆయుష్మాన్ హాస్పిటల్ 1వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, జనగామ పట్టణం మరియు పరిసర ప్రాంత మహిళల ఆరోగ్యానికి అంకితభావంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో అనుభవజ్ఞులైన లేడీ గైనకాలజిస్ట్ డాక్టర్ జుయిలీ అందుబాటులో ఉండి మహిళలకు ఉత్తమ గైనిక్ సేవలను అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలపై సంపూర్ణ పరీక్షలు గైనిక్ సంబంధిత సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఆహారపు అలవాట్లు, శారీరిక వ్యాయామం, జీవనశైలి మార్పులపై సూచనలు భవిష్యత్తులో తప్పక పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై మార్గదర్శకత్వం అందించబడతాయి. మీరు, మీ మహిళా కుటుంబ సభ్యులు, మీ మహిళా మిత్రులు తప్పక విచ్చేసి ఈ సేవలను వినియోగించుకోవాలని మనవి. ఆరోగ్య సమస్యలు లేకపోయినా, మహిళా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడానికి రావచ్చు. మన డాక్టర్ గారిని కలిసి ఆశీర్వదించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయగలరు తేదీ: 01-12-2025 సమయం: ఉదయం 10:30 స్థలం: ఆయుష్మాన్ హాస్పిటల్, జనగామ మీ రాకతో మా కార్యక్రమానికి మరింత శోభ పెరుగుతుంది

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కాంగ్రెస్ నాయకులు..

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**అస్త్రం కరీంనగర్:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం కన్నురు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 మంది బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తో పాటు పలువురు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు కనీసం ఏరియా బస్సు కూడా అందించలేని ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు విసుకు చెంది ఉన్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, గెలిపించుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని భావించి పార్టీ మారామని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలో ప్రజల రైతుల మన్ననలను పొందుతున్నారని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీయడంతో నియోజకవర్గ అభివృద్ధి కౌశిక్ రెడ్డి తోనే సాధ్యమని నమ్మి పార్టీ కండువా కప్పుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్ రావు సత్యనారాయణ రావు మాజీ భాస్కర్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞానజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే డా జేరిపోతుల పరశురామ్

**సామాన్యుడి అస్త్రం జనగామ** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి నివాళి సభ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో జనగామ పట్టణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ నాడు మహాత్మ జ్యోతిరావు పూలే లేకుంటే ఈ అణగారిన వర్గాల జీవితాల్లో విద్యా విజ్ఞానాని దూరమయ్యేది అని ఆయన అన్నారు ఆయన కృషి అనేక రంగాలకు విస్తరించింది, వాటిలో అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉంది ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను స్థాపించారు. అన్ని మతాలు మరియు కులాల ప్రజలు ఈ



సంఘంలో భాగం కావచ్చు, ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందని అన్నారు ఈయొక్క కార్యక్రమం లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహారులు మల్లిగాడు రాజు జీవన్ గ్రీన్ ఓప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా నాయకులు మచ్చ కుమార్ తాళ్లపల్లి ఎల్లేష్ ఆడెపు రమేష్ కొంగరి నర్సింహా మాచర్ల ఆశీష్ ,యాదగిరి. రాజు, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న మహా ధర్నా.

**- పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**

అస్త్రం, శేరిలింగంపల్లి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పిజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్, కార్యదర్శి షకీల్, ఈసీ సభ్యులు ప్రణయ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి వరుణ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని, ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయన్నారు.. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు. మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను



నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందిని,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని.మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుందని,అందులో భాగంగా హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు.. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త



అక్రీడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు.అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున వాహనాల్లో సమాచార కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మూర్తి,శ్రీనివాస్ గౌడ్, నాగేందర్ రెడ్డి,విజయ్, మల్లేష్, ప్రణయ్ ,శంకర్, శ్రీనివాస్, నరేష్,ప్రభాకర్, శశి, షకీల్ ప్రవీణ్, మణికంత,టిల్లు, షఫీ బస్వరాజ్, షారఫొద్దీన్, యాసీన్, సింహాద్రి,మహేందర్, ప్రవీణ్,ఫారుక్, ఫరీద్, జయరాం, మారం శ్రీనివాస్, లక్ష్మీకాంత్, శంకర్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మణికంత, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ చందు, డిప్యూటీ**



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుంచి డిసెంబర్ 4 వరకు రాష్ట్రవ్యాప్తంగా నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో కూడా ఈ కార్యక్రమం భాగంగా కుటుంబ నియంత్రణ శిబిరాలు కొనసాగుతున్నాయి. జమ్మికుంటలో నిర్వహించిన శిబిరాన్ని హుజురాబాద్ డిప్యూటీ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కోసం వచ్చిన పురుషులకు కోత–కుట్టు లేకుండా జరిగే పద్ధతి, దాని ప్రయోజనాలు, ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. పురుషులు కూడా శాశ్వత కుటుంబ నియంత్రణలో ముందుండాలని సూచిస్తూ, అర్హులైన వారు తప్పనిసరిగా ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఆపరేషన్ తేదీలు, స్థానాలు జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్: నవంబర్ 29, డిసెంబర్ 1 హుజురాబాద్ ఏరియా హాస్పిటల్: డిసెంబర్ 2, డిసెంబర్ 4 అర్హులైన పురుషులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తనుగులలో గుర్తుతెలియని మృతదేహం కలకలం





**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మండలం తనుగుల శంభునిపల్లి గ్రామాల మధ్య పరిమళ కాలనీ వద్ద రోడ్డు పక్కన మూట కట్టిన మృతదేహం లభ్యమై సంచలనం రేపింది. పత్తి చెనులో రగ్గు బ్యాంకెట్‌లో మూట కట్టిపడి ఉన్న దేహం నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న జమ్మికుంట పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహంపై గాయాల గుర్తులు స్పష్టంగా కనిపించడం వల్ల హత్య చేసి పడేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మృతుడు సుమారు 30 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల భవనం నిర్మాణం తక్షణం పూర్తి చేయాలి



**అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల భవన నిర్మాణానికి 2023 సంవత్సరంలో మంజూరైన రూ.1 కోటి 51 లక్షల నిధులతో ప్రారంభించిన పనులు ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నాయని సిపిఐ (యు) మియాపూర్ డివిజన్ నాయకత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు 900 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో గదుల కొరత కారణంగా ఒక్కో తరగతిలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టే పరిస్థితి ఏర్పడటం అత్యంత విచారకరమని పేర్కొంది .తాజాగా నిర్వహించిన జిహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్‌కు రూ.3 కోట్లు మంజూరు చేస్తామనే మేయర్ ప్రకటన నేపథ్యంలో, ఆ నిధుల్లోంచి కనీసం రూ.30 లక్షలను అసంపూర్ణంగా ఉన్న పాఠశాల భవనం నిర్మాణ పనుల పూర్తి కోసం తక్షణం కేటాయించాలని సిపిఐ (యు) డిమాండ్ చేసింది. అదేవిధంగా, పాఠశాల ప్రాంగణంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మీసేవ సెంటర్‌ను వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేశారు. మంజూరైన రూ.1.51 కోట్ల నిధులు ఎక్కడ వినియోగించబడ్డాయి? భవనం ఎందుకు పూర్తికాలేదు? అనే విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా అభివృద్ధి చేసి, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని సిపిఐ (యు) నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ యు మియాపూర్ డివిజన్ కార్యదర్శి, సభ్యులు ఎం.డి. సుల్తానా బేగం, జి. శివాని, ఎం.డి. రజ్జియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నాలాల విస్తరణ పనులు వేగవంతం చెయ్యాలి

**అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వరదముప్పును శాశ్వతంగా తగ్గించే దిశగా భారీ స్థాయిలో చేపడుతున్న నాలాల విస్తరణ, వరద నీటి కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫూర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను గాంధీ చందానగర్ సర్కిల్ డీసీ ప్రశాంతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా వరదలతో ఇబ్బందులు పడుతున్న లోతట్టు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం కల్పించే ధ్యేయంతో నాలాల విస్తరణ, ఆర్ సి సి డ్రైన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలం లోపే అన్ని పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నీటి ప్రవాహానికి అనుగుణంగా సరైన లెవెల్స్‌ను నిర్ధారిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ ఎన్ డి పి ఫేస్2లో శేరిలింగంపల్లిలో మంజూరైన



ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నాలాల విస్తరణ పనులలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఎస్ ఎన్ డి పి ఫేస్2లో శేరిలింగంపల్లిలో మంజూరైన ప్రధాన పనులు: గఫూర్ నగర్ కాలనీ జంక్షన్ దుర్గం చెరువు: రూ.11.55 కోట్లు బాక్స్ డ్రైన్ నిర్మాణం జనార్దన్ హిల్స్ కాలనీ యూరో కిడ్స్ స్కూల్: రూ.13.86 కోట్లు వరద నీటి కాలువ నిర్మాణం గురునాథం చెరువు పటేల్ చెరువు: రూ.6.80 కోట్లు బాక్స్ డ్రైన్ పటేల్ చెరువు గంగారాం చెరువు: రూ.18.92 కోట్లు బాక్స్ డ్రైన్ నల్లగండ్ల చెరువు బిహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోదాం నాలా వరకు: రూ.28.45 కోట్లు ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నాలా

# కామారెడ్డికి నీళ్లెక్కడ?

**నిజామాబాద్ :** కామారెడ్డికి ఒక్క ఎకారానికి కూడా నీళ్లు రాలేదని, ఈ విషయం చెబితే బీఆర్ఎస్ వాళ్లు నా మీద నోరు వేసుకొని పడిపోతారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కామారెడ్డిలో జాగృతి జనం బాటలో భాగంగా కవిత మాట్లాడుతూ.. మా కుటుంబం ఉద్యమం, రాజకీయం అనే కమిట్ మెంట్ ఉన్న కుటుంబం అని అన్నారు. ప్రజలను, కుటుంబాన్ని వేర్వేరుగా చూసే పరిస్థితి లేదని, అయితే నన్ను కుటుంబం నుంచి దూరం చేసే కుట్రలో సస్పెండ్ చేయించారని ఆమె బాధ వ్యక్తం చేశారు. సస్పెండ్ చేయించిన వారు శునకానందం పొందవచ్చని, కానీ తాను మరో కుటుంబం అనుకునే తెలంగాణ కోసం పనిచేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. తాను జైల్లో ఉన్నప్పుడు తన పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ బాధపడ్డానని, తెలంగాణ అనే మరో కుటుంబం తనకు ఉందని, వారి కోసం ధైర్యంగా పనిచేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడ నుంచే కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని కవిత గుర్తుచేశారు. ఇక్కడి నాయకులు చెబితే నమ్మరని కర్ణాటక సీఎం సిద్ధిరామయ్యను తీసుకొచ్చి హామీలు ఇప్పించిందని, కానీ అదే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆమె విమర్శించారు. అయినప్పటికీ ప్రజలు వారి మాటలు నమ్మి గెలిపించారని, ఈ విషయమై ఎవరూ అడగరని కాంగ్రెస్ భావిస్తుందేమోనని, తాము జాగృతి తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు. గతంలో అసెంబ్లీలో పూలే విగ్రహం, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా టీచర్ దినోత్సవం చేసేలా తాము కృషి చేశామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ యథావిధిగా అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశామని, తమ పోరాటం ఫలితంగా మూడు బిల్లులు అడిగితే రెండు బిల్లులు తెచ్చారని, కానీ ఆ రెండు బిల్లులు కూడా రాష్ట్రపతి వద్ద ఆగిపోయాయని తెలిపారు. ఆ తర్వాత తాము రైల్ రోకో చేస్తామని వార్నింగ్ ఇస్తే మళ్లీ ఆర్డినెన్స్ తెచ్చారని, కానీ ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్దే ఆగిపోయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ లతో కొట్లాడుతూనే ఉంటామని, బీసీ రిజర్వేషన్ల సాధనలో జాగృతి ముందుంటుందని కవిత ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ఎంబీసీలకు మినిస్ట్రీ ఇస్తామని ప్రకటించి, దాని జోలికి కూడా పోలేదని విమర్శించారు. నాయి బ్రాహ్మణులు, రజకులకు ఇచ్చిన ఫ్రీ కరెంట్ బంద్ పెట్టారని, 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్నవారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అన్నారు గానీ, ఇప్పుడు ఫీజు చెల్లించకపోవడంతో బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బాధ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్నారు, తాము హైదరాబాద్‌లో పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా చేశామని పేర్కొన్నారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లతో బడ్జెట్ పెడతామని చెప్పిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ఏడాదిలో బీసీలకు 9 వేల కోట్లే బడ్జెట్ పెట్టిందని, అందులో సగం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. రెండో ఏడాది 11 వేల కోట్లు బడ్జెట్ పెట్టినా కనీసం పావు వంతు కూడా ఖర్చు చేయలేదని, కనీసం రాజీవ్ యువ వికాసం లోనైనా పెద్ద ఎత్తున బీసీలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎంబీసీలకు కార్పొరేషన్ అన్నారు, దాని ఊసే లేదని, అన్ని కులాలకు ఫెడరేషన్లు అని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గారిని బీసీ ద్రోహిగా తాము ఇప్పటికే ప్రకటించామని, ఆయన ఇప్పటి వరకు కూడా ప్రధాని మోడీకి ఈ అంశంపై ఒక్క లేఖ రాయలేదని, అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకెళ్లలేదని విమర్శించారు. ఢిల్లీలో మాత్రం రెండు సార్లు ధర్నా చేస్తే రాహుల్ గాంధీ కూడా రాలేదని, వాళ్ల ధర్నాల కారణంగా నెట్ రిజల్ట్ జీరో ఉందని ఎద్దేవా చేశారు. తమిళనాడులో జయలలిత 9 ఏళ్లు ఎన్నికలను ఆపి




రిజర్వేషన్లు సాధించారని గుర్తుచేస్తూ, ఇంత అర్జెంట్‌గా పంచాయితీ ఎన్నికల అవసరమేముందని కవిత ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులు రావనుకుంటే దాని గురించి వారితో మాట్లాడాలని, కాంగ్రెస్‌కు బీసీలకు న్యాయం చేయాలనే తపన లేదని, అందుకే ఇంత తొందరగా ఎన్నికలు పెడుతున్నారని ఆరోపించారు. పార్టీల పరంగా సీట్లు అంటే కాంగ్రెస్ ఇచ్చిన చోటే బీఆర్ఎస్, బీజేపీ బీసీలకు సీట్లు ఇస్తుందా అని ప్రశ్నిస్తూ, ఏదో ఇచ్చినట్లు ఇచ్చి వారిని ఓడగొట్టాలన్న కుట్ర అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయే యాకుత్‌పుర సీటును బీసీకి ఇచ్చి ఓడగొట్టారని ఆమె విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అందరికన్నా మొదటి ద్రోహి బీజేపీ, రెండో ద్రోహి కాంగ్రెస్ అని, ఆ రెండు పార్టీలను తాము నిలదీస్తూనే ఉంటామని కవిత ప్రకటించారు.

**కామారెడ్డి, నిజామాబాద్‌కు ఒక చుక్క నీళ్లు రాలేదు**

కాళేశ్వరంలో ప్యాకేజ్ 22 ద్వారా కామారెడ్డికి నీళ్లు ఇచ్చేందుకు ప్లాన్ చేశారని, అందుకు రూ. 1446 కోట్లు అవసరమైతే రూ. 450 కోట్లు మాత్రమే ఇచ్చారని కవిత తెలిపారు. మొత్తం 1500 ఎకరాల భూమి అవసరమైతే రెండో వంతు భూసేకరణ కూడా చేయలేదని, దీంతో కాళేశ్వరంతో కామారెడ్డికి ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రాలేదని, నిజామాబాద్‌కు కూడా కాళేశ్వరం నీళ్లు రాలేదని విమర్శించారు. ఒక్క సీజన్‌లో మాత్రమే హల్దీ వాగు ద్వారా నీళ్లు ఇచ్చారని, కొండం చెరువు కెపాసిటీని తగ్గించారు కానీ ప్రాజెక్ట్ వ్యయం మాత్రం తగ్గించలేదని అన్నారు. కాళేశ్వరం 21, 22 ప్యాకేజీల కారణంగా ప్రజలకు మేలు జరగలేదని, కాంట్రాక్టర్లకు మాత్రమే డబ్బులు పోయాయని ఆరోపించారు. ప్యాకేజ్ 21, 22 కింద కాలువ డిజైన్‌కు వేల ఎకరాలు భూసేకరణ అవసరమైందని, అయితే భూసేకరణ ఎక్కువ లేకుండా డిజైన్లు మార్పించామని, పైప్డ్ వాటర్‌ను చెరువుల ద్వారా సప్లయ్ చేసే ప్రయత్నం చేశామని, కానీ ఇప్పటి వరకు కూడా కాళేశ్వరం నీళ్లు రాలేదని ఆమె వివరించారు. ఒక ప్రభుత్వం చేపట్టిన పనులు ఇంకో ప్రభుత్వం కొనసాగించాలని, కాళేశ్వరం పనులు కొనసాగించకపోతే కామారెడ్డికి వేరే ఏ మార్గంలో నీళ్లు తెస్తారో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

## కోతులతో సతమతం

## వానరాలనుంచి విముక్తి చేసినవారికే మా ఓటు

**వరంగల్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంత గ్రామం లో ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్య కోతులు. కోతుల బీభత్సం ఇంత అంతా కాదు ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను పిల్లలను భయభ్రాంతులను గురిచేస్తూ కరుస్తూ ప్రజలను ఇబ్బంది గురిచేస్తున్నాయి. గుంపులు గుంపులుగా కోతులు పై ఇంకో గుంపు దాడి చేస్తూ ప్రజలను ఎంతగానో ఇబ్బంది చేస్తున్నాయి. దీంతోపాటు జనవాసం నుండి పొలాల్లోకి చేరి పొలాలను పంటలను నాశనం చేస్తున్నాయి ప్రజలకు ఎక్కడ ఎవరికి విన్నవించుకోవాలో తెలియని పరిస్థితి ఇన్ని రోజుల నుంచి కనిపించింది కానీ స్థానిక సంస్థల నగారా మోగడంతో ఈ సమస్యకు ఈ విధంగా చెక్ పెట్టాలని గ్రామస్తులు ఓ వింత ఆలోచన ఆలోచించి అభ్యర్థుల ముందు సవాల్గా నిలుపుతున్నారు. మరి ఈ కోతుల బెడద



నుండి గ్రామస్తులను ఎవరు కాపాడతారో కోతులను తరిమి వేస్తారో వారికే ఓటు వేస్తామని ముక్తకంఠంగా గ్రామస్తులు చెప్పడం జరుగుతుంది. మరి అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం ఏం చేస్తారో అనేది వేచి చూడాల్సిందే కానీ ప్రజలు మాత్రం మాకు కోతుల నుండి పూర్తిగా సమస్యను తొలగిస్తేనే వారికి మాత్రమే ఓట్లు వేస్తామని చెప్పడం ఒక కొత్త ఆలోచనలు తీసుకువచ్చినట్టు కనిపిస్తుంది.

## లింగంపల్లి రైల్వే బ్రిడ్జిపై ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి



**అస్త్రం, శేరిలింగంపల్లి :** లింగంపల్లి రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి, గుల్మోహర్ పార్క్ టర్నింగ్ నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్డు విస్తరణతో పాటు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు నిలిచిపోవడం వల్ల తీవ్ర రాకపోకల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి సాంటా మరియా స్కూల్ వద్ద నుండి లింగంపల్లి పెట్రోల్ బంక్ వరకు రూ.124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. కాగా పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుల్మోహర్ పార్క్ టర్నింగ్ నుంచి ఫ్లైఓవర్ విస్తరణ చేపట్టాలని, పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదే విధంగా అంజయ్యనగర్ స్మశానవాటిక సమస్యలను హిందూ, ముస్లిం, క్రిస్టియన్ కమ్యూనిటీల కోసం కేటాయించిన 5 ఎకరాల భూమిలో కనీస సౌకర్యాలు లేని కారణంగా స్థానికులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, మార్గం లేకపోవడం, ఆక్రమణలతో తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రవికుమార్ యాదవ్ తెలిపారు. కాలనీవాసులు కోర్టుకు వెళ్ళి హద్దులు ఏర్పాటు చేయాలనే తీర్పు వచ్చినప్పటికీ, అధికారులు ఇంకా చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందన్నారు. వెంటనే ఆక్రమణలను తొలగించి, హద్దులు ఏర్పాటు చేసి, విద్యుత్ దహన సౌకర్యాలు, కనీస వసతులు కల్పించి స్మశానవాటికను అభివృద్ధి చేసి ప్రజా వినియోగానికి అందించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం స్వీకరించిన జెడ్ సి హేమంత్ సానుకూలంగా స్పందించి, అంశాలన్నింటిని పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్, ఆత్మారామ్, బీజేవైఎం అధ్యక్షులు మహేష్ సహా కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులు ఇవ్వడని దేవస్థానం ఈవోకు వినతి

**టీటీడీ ఈఓ సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు వెల్లడి**

**కోరుట్ల :** కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కలిసి వినతి చేయగానేసానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు. శుక్రవారం ఈ మేరకు విలేఖరులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా దివంగత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన కాలంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఫారసు చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అందజేసినట్లు తెలిపారు. దీంతో టీటీడీ ఈవో నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేయగానే సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.

## పంటలను నాశనం చేయొద్దన్న రైతులు.. దాడికి పాల్పడిన ఇసుక క్వారీ నిర్వాహకులు

**ములుగు :** ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయి. ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతూ ప్రాణాలు సైతం తీస్తున్నారు. తాజాగా ములుగు జిల్లాలో ఇసుక క్వారీ నిర్వాహకులు రైతులపై దాడి చేయడం కలకం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. వెంకటాపురం నూగూరు మండల పరిధిలోని అబ్బాయిగూడెంలో ఇసుక లారీల కారణంగా మిర్చి తోటలు దెబ్బతింటున్నాయని లారీలను రైతులు అడ్డుకున్నారు. దీంతో ఇసుక సొసైటీ సభ్యులకు, గ్రామస్తులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇసుక క్వారీని నిలుపుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై గ్రామస్తులు, రైతులు రాస్తారోకో చేస్తుండగా మహిళలతో పాటు రైతులపై ఇసుక క్వారీ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఓ మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం

**హైదరాబాద్ :** రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ లో బాగంగా గ్లోబల్ సమ్మిట్ లో బీసీ సంక్షేమ శాఖ లో తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమ శాఖ లో భవిష్యత్ ప్రగతి కి విద్య మార్గమని దానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించేలా చర్యలు. తెలంగాణ జనాభాలో వెనుకబడిన తరగతులు 56% శాతం ఉన్న వ్యవసాయం, చేతివృత్తులు, నైపుణ్యాలు మరియు సాంప్రదాయ వృత్తులకు వెన్నెముకగా నిలుస్తున్నారు. వారి సామాజిక ఆర్థిక పురోగతి రాష్ట్ర వృద్ధికి కీలకమైనది. విజన్ 2047 లో బీసీలు విద్యాపరంగా బలంగా ఆర్థికంగా స్వతంత్రంగా సామాజికంగా సాధికారత సాధించి, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి మరియు రాష్ట్ర వృద్ధికి చోదకంగా ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని ఎదుర్కునేలా చర్యలు తీసుకోవాల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్య మరియు మానవ మూలధనం నిరంతరాయంగా నాణ్యమైన అభ్యాసం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం మరియు మెరుగుపరచడం మరియు రెసిడెన్షియల్ సంస్థలు మరియు హాస్టళ్లను అత్యుత్తమ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఉన్నత పాఠశాల నుండే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత మరియు వ్యవస్థాపకతను పరిచయం చేయాలి. గ్లోబల్ సమ్మిట్ లో చర్చించి రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లో పలు కీలక అంశాలు చేర్చనున్నారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గాయకుడిగా అదరగొట్టిన నవీన్ పొలిశెట్టి..

వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి' అనగనగా ఒక రాజు' తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా, మొదటి పాట విడుదలైంది. 'భీమవరం బల్మా' పేరుతో వచ్చిన ఈ పాట, కాస్త ముందుగానే పండుగ వాతావరణాన్ని తీసుకొని వచ్చింది. మాస్ ప్రేక్షకులతో పాటు, యువత మెచ్చేలా 'భీమవరం బల్మా' సాంగ్ ఉంది. ఈ పాటతో మొదటిసారి గాయకుడిగా మారిన నవీన్ పొలిశెట్టి, తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు. వినోదాన్ని పంచడంలోనే కాదు, పాటను ఆలపించడంలోనూ దిట్ట అనిపించుకున్నారు. ఇక కథానాయిక మీనాక్షి చౌదరితో కలిసి ఈ పాటలో ఆయన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ఇద్దరి జోడి చక్కగా కుదిరి, పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. విన్న వెంటనే శ్రోతల మనసు దోచుకోని, వారిచే కాలు కదిపించేలా.. ఆయన స్వరపరిచిన తీరు మెప్పించింది. చంద్రబోస్ అందించిన సాహిత్యం కూడా ఆకట్టుకునేలా ఉంది. నవీన్ పొలిశెట్టితో కలిసి గాయని నూతన మోహన్ అద్భుతంగా ఆలపించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.'అనగనగా ఒక రాజు' చిత్రానికి నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2026, జనవరి 14న భారీ స్థాయిలో విడుదల కానుంది.



# ఫన్నీ పోలీస్.. కార్తీ కొత్త సినిమా టీజర్ చూశారా?

కార్తీ.. పేరుకే తమిళ హీరో గానీ మన దగ్గర బోలెడంత మంది అభిమానులున్నారు. దీంతో తన సినిమాలు వచ్చేటప్పుడు తెలుగు రిలీజ్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఉంటాడు. గతేడాది 'సత్యం సుందరం' అనే మూవీతో వచ్చి ఆకట్టుకున్నాడు. ఇప్పుడు 'అన్నగారు వస్తారు' చిత్రంతో రాబోతున్నాడు. ఈ మేరకు టీజర్ రిలీజ్ చేశారు. 'అన్నగారు వస్తారు'లో కార్తీ.. కాస్త ఫన్ ఎలిమెంట్స్ ఉండే పోలీస్ అధికారిగా కనిపిస్తాడని టీజర్ బట్టి తెలుస్తోంది. కృతిశెట్టి హీరోయిన్. నలన్ కుమారస్వామి దర్శకుడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా వచ్చే నెలలో విడుదల అయ్యే అవకాశముంది. టీజర్‌ను టాలీవుడ్ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. డైలాగ్స్ ఏం లేనప్పటికీ.. టీజర్ ఇంట్రెస్టింగ్‌గానే అనిపించింది.

# నా శరీరం నా ఇష్టం..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కానీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, ఓ లోరియల్ పారిస్ స్టాండ్ అప్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఐశ్వర్య మహిళపై చేస్తున్న వేధింపుల గురించి మాట్లాడింది. వీధుల్లో వేధింపులను మీరు ఎలా ఎదుర్కొంటారు అని యాంకర్ ప్రశ్నించగా.."కళ్లలోకి చూడకుండా ఉండొద్దు. నేరుగా కళ్ళలోకి చూడండి. మీ తల ఎత్తుకొని తిరగండి. ఫెమినైన్, ఫెమినిస్ట్. నా శరీరం, నా విలువ. మీ విలువను ఎప్పుడూ తగ్గించుకోవద్దు. మీపై మీరు సందేహపడొద్దు. మీ విలువ కోసం నిలబడండి. మీ దుస్తులు లేదా మీ లిప్‌స్టిక్ తప్పు కాదు. వీధుల్లో వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు" అని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్‌ను కూడా షేర్ చేసింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. యువతులకు, మహిళలందరికీ ఇది శక్తివంతమైన సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ఇక ఐశ్వర్య రాయ్ చివరగా.. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చారిత్రక యాక్షన్ డ్రామా 'పొన్నియన్ సెల్వన్-2' చిత్రంలో కనిపించింది. విక్రమ్, రవి మోహన్, కార్తీ, త్రిష కృష్ణన్ వంటి నటులు కూడా నటించిన మంచి హిట్ అందుకుంది. అయినప్పటికీ ఐశ్వర్య మాత్రం ఇండస్ట్రీకి మొత్తానికి దూరం అయింది. ఇక ఆమె పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. అభిషేక్ బచ్చన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఐశ్వర్య ఇటీవల విడాకులు తీసుకున్నట్లు పలు పుకార్లు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తమ కూతురు ఆరాధ్యను మాత్రం ఐశ్వర్య తన దగ్గరే ఉంచుకున్నట్లు టాక్. పలు మనస్పర్థలు తలెత్తడంతోనే విడాకులు తీసుకున్నారని ప్రచారం జరిగింది.



# శ్రీలంకతో టీ20 సిరీస్.. విశాఖపట్నంలో మ్యాచ్‌లు

భారత మహిళా క్రికెట్ జట్టు స్వదేశంలో శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. సొంతగడ్డపై భారత జట్టు శ్రీలంకతో డిసెంబరు 21 నుంచి డిసెంబరు 30 వరకు ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనున్నట్లు తెలిపింది. ఈ సిరీస్‌కు విశాఖపట్నం, తిరువనంతపురం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బీసీసీఐ తన ప్రకటనలో పేర్కొంది. నిజానికి భారత్- బంగ్లాదేశ్ మహిళా జట్ల మధ్య సిరీస్ జరగాల్సింది. ఇందుకోసం భారత జట్టు బంగ్లాదేశ్‌కు వెళ్లాల్సి ఉండగా.. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య పరిస్థితుల దృష్ట్యా సెప్టెంబరు 2026కు ఈ టూర్‌ను వాయిదా వేశారు.

**టీ20 ప్రపంచకప్-2026కి సన్నాహకంగా**

ఈ క్రమంలో శ్రీలంకతో భారత్ మ్యాచ్‌లు ఆడే విధంగా తాజాగా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఐసీసీ వన్డే ప్రపంచకప్-2025లో చాంపియన్‌గా నిలిచిన తర్వాత భారత జట్టు.. శ్రీలంకతో టీ20 సిరీస్ ద్వారా తమ తదుపరి ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12- జూలై 5 వరకు జరుగనున్న మహిళల టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి ఇరుజట్లకు ఇది మంచి సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఇదిలా ఉంటే.. శ్రీలంకతో సిరీస్ ముగిసిన తర్వాత భారత మహిళా క్రికెటర్లు మహిళల ప్రీమియర్ లీగ్‌తో బిజీగా కానున్నారు.

**మహిళల ప్రీమియర్ లీగ్ వేదికలు ఇవే**



నవీ ముంబై, వడోదర వేదికలుగా జనవరి 9 - ఫిబ్రవరి 5 మధ్య ఈ టోర్నీ నిర్వహించనున్నట్లు బీసీసీఐ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఫిబ్రవరి 15- మార్చి 6 వరకు మల్టీ ఫార్మాట్ టోర్నీ ఆడనుంది.

**భారత్ వర్సెస్ టీ20 సిరీస్ షెడ్యూల్**

డిసెంబరు 21- ఆదివారం- తొలి టీ20- విశాఖపట్నం

డిసెంబరు 23- మంగళవారం- రెండో టీ20- విశాఖపట్నం

డిసెంబరు 26- శుక్రవారం- మూడో టీ20- తిరువనంతపురం

డిసెంబరు 28- ఆదివారం- నాలుగో టీ20- తిరువనంతపురం

డిసెంబరు 30- మంగళవారం- ఐదో టీ20- తిరువనంతపురం.

## హైదరాబాద్‌కు స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్.. డిసెంబర్ 13న రానున్న మెస్సి



హైదరాబాద్: ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సి ఇండియాలో టూర్ చేయనున్న విషయం తెలిసిందే. అయితే ఆ లెజెండరీ ప్లేయర్ ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా అడుగుపెట్టనున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఈ విషయాన్ని చెప్పాడు. మరికొన్ని వారాల్లో గోట్ టూర్ ప్రారంభంకానున్నదని, భారత్ ప్రదర్శిస్తున్న ప్రేమ పట్ల థ్యాంక్స్ చెబుతున్నట్లు పేర్కొన్నారు. తన విజిట్‌లో హైదరాబాద్ నగరాన్ని కూడా జోడించారని, ఇది సంతోషకరమైన విషయం అన్నారు. అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సి ఇండియాలోని కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలతో పాటు హైదరాబాద్‌లోనూ టూర్ చేయనున్నారు. డిసెంబర్ 13వ తేదీన హైదరాబాద్ నగరానికి మెస్సీ వస్తున్నాడు. ఆ రోజు రాత్రి 7.30కు కార్యక్రమం జరగనున్నది. మెస్సీ రాకను స్వాగతిస్తూ ఇవాళ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఫుట్‌బాల్ ప్రేమికులకు, హైదరాబాద్ నగరానికి ఇది సంతోషకరమైన విషయం అన్నారు. మెస్సీకి ఘన స్వాగతం పలికేందుకు నగరం సిద్ధంగా ఉందన్నారు.

## స్పోర్ట్స్

# రెండో టెస్టుకు కమిన్స్ దూరం.. కెప్టెన్‌గా స్మిత్‌కు మరో ఛాన్స్..!



యాషెస్ సిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన ఆస్ట్రేలియా రెండో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసింది. పెర్త్ టెస్టులో సంచలన ప్రదర్శనతో ఇంగ్లండ్‌ను రెండో రోజే మట్టికరిపించిన ఆసీస్ బ్రిస్బేన్‌లోనూ తడాఖా చూపేందుకు సిద్ధమవుతోంది. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉన్న ఆతిథ్య జట్టు స్టార్ పేసర్ల సేవల్ని కోల్పోనుంది. గాయం నుంచి కోలుకుంటున్న కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కూడా ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. దాంతో.. తొలి టెస్టు స్క్వాడ్‌తోనే కంగారూ టీమ్ రెండో మ్యాచ్ ఆడనుందని శుక్రవారం క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. యాషెస్‌లో మొదటిదైన పెర్త్ టెస్టులో సంచలన విజయంతో ఆస్ట్రేలియా సిరీస్‌లో ముందంజ వేసింది. కెప్టెన్ కమిన్స్, హేజిల్‌వుడ్ వంటి ప్రధాన పేసర్లు లేకున్నా.. మిచెల్ స్టార్క్, బొలాండ్‌లు నిప్పులు చెరిగారు. 205 పరుగుల ఛేదనలో ట్రావిస్ హెడ్ విధ్వంసక శతకంతో రెండో రోజే ముగించిన ఆసీస్.. అదే ఉత్సాహంతో బ్రిస్బేన్ టెస్టులో బరిలోకి దిగనుంది. కానీ.. రెండో టెస్టు వరకూ కూడా కమిన్స్, హేజిల్‌వుడ్‌లు ఫిట్‌నెస్ సాధించేలా లేరు. దాంతో.. రెండో మ్యాచ్‌కు స్టీవ్ స్మిత్ సారథిగా కొనసాగనున్నాడు. అలానే.. తొలి మ్యాచ్‌లో వెన్నునొప్పితో ఇబ్బందిపడిన ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కూడా స్క్వాడ్‌లో ఉన్నాడు. మ్యాచ్‌కు దూరమైనప్పటికీ జట్టుతోనే ఉంటూ ప్రాక్టీస్ కొనసాగించనున్నాడు కమిన్స్. డిసెంబర్ 3 నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బాలో రెండో టెస్టు జరుగనుంది. ఆస్ట్రేలియా స్క్వాడ్ : స్టీవ్ స్మిత్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, స్కాట్ బొలాండ్, అలెక్స్ క్యారీ, బ్రెండన్ డొగెటే, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబూషేన్, నాథన్ లియాన్, మైఖేల్ నాసిర్, మిచెల్ స్టార్క్, జేక్ వెదర్‌లాండ్, బ్యూ వెబ్‌స్టర్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.